بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ    وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 12.04.2024 (Telugu)**

# ఉహద్ యుద్ధంలో స్త్రీ, పురుష అనుచరుల (రిజ్వానుల్లాహ్ అలైహిమ్ అజ్మయీన) త్యాగాలు, ఉహద్ యుద్ధ అమరుల ఉన్నత స్థాయి అంతస్థుల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.04.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. రమజాన్ కంటే ముందు ఖుత్బాలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాల ప్రస్తావన జరుగుతుండెను. వాటిలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన కూడ జరుగుతుండెను. నేడు నేను ఈ అంశం గురించి మరి కొన్ని విషయాలను ప్రస్తావింతును.

హదీసులలో ఇట్లు గలదు. హజ్రత్ సాద్ బిన్ మఆజ్ (రజి) తల్లి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు సాద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. వీరు నా తల్లి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడు అశ్వంపై కూర్చొని ఉండి రి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ అశ్వమును ఆపి ఇట్లనిరి. వీరికి స్వాగతం పలుకుము. ఆమె దగ్గరికి చేరుకొని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూడడం మొదలు పెట్టిరి. ఆమె కుమారుడు హజ్రత్ అమర్ బిన్ మఆజ్ (రజి) అమరులైనందుకు ఆమెకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శోకం తెలిపిరి. బదులుగా ఆమె ఇట్లనెను. నేను మిమ్ములను క్షేమంగా చూసినందున నా బాధ, దుఃఖం మొత్తం అంతమైనది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీకు శుభవార్త అందిస్తున్నాను. ఇతర అమరుల బంధువులకు కూడ ఈ శుభవార్త అందించుము. ఈ అమరులందరు స్వర్గంలో పరస్పరం సోదరులుగా ఉన్నారు. వారందరు తమ తమ కుటుంబ సభ్యుల కొరకు అల్లాహ్ తఆలాతో షఫాఅత్ మరియు సిఫారసు చేశారు.

సాద్ (రజి) తల్లి ఇట్లు వేడుకొనిరి. మేమందరం రాజీ పడుతున్నాము. ఈ శుభవార్త తర్వాత ఆయా అమరులపై ఎవరు రోధించగలరు. అనంతరం ఆమె హుజూర్ సల్లల్లాహు

అలైహి వసల్లంతో ఇట్లు మనవి చేసిరి. అమరులందరి బంధువుల కొరకు దుఆ చేయండి. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! వీరి హృదయాల నుండి దుఃఖం, బాధను తరిమి వేయుము. వీరి ఆపదలను దూరము చేయుము. అమరుల వెనుక మిగిలిన వారిని ఉత్తమ ఉత్తరాధికారులుగా చేయుము.

ఈ త్యాగాలను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనిరి. ఇప్పుడు చూడండి! వృద్ధాప్యంలో తన ప్రధాన ఆసరా కోల్పోయిన మహిళ ఎంత ధైర్యంతో ఇట్లన్నది. నా కుమారుని మరణం నన్ను ఎలా భుజించును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజీవంగా ఉన్నందున నేనే ఆ దుఃఖంను ఏంచి ఆరగింతును.

మరో సందర్భంన ఇదే సంఘటనను ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా ఇట్లనిరి. ఓ అన్సార్! నా ప్రాణం మీ కొరకు త్యాగమగుగాక! మీరెంత పుణ్యం దక్కించు కున్నారు. ఇదే విధంగా స్త్రీ అనుచరుల త్యాగాలను ప్రస్తావిస్తు ఒక ససందర్భంన అహ్మదీ స్త్రీలను ఉద్దేశించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా ఇట్లనిరి. ఇస్లాం ప్రచారం, వ్యాప్తి కొరకు ఈ స్త్రీలే పురుషులకు సమానంగా నడిచినారు. ఈ స్త్రీలపైనే ముస్లిములు గర్వపడే వారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించారని మీరు కూడ ప్రకటిస్తున్నారు. మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిరూపమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం. మరో రకంగా చెప్పాలంటే మీరు స్త్రీ అనుచరుల ప్రతిరూపం. కాని మీరు నిజంగా చెప్పండి. స్త్రీ అనుచరులలో ఉన్న ధార్మిక సేవకు ఆ ఉత్తేజం మీలో ఉన్నదా?

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని సంఘటనలు ఇంతకు ముందే ప్రస్తావించబడినవి. ఇదే సంఘటన ఇంతకు ముందు కూడ ప్రస్తావించబడినది. కాని ఇటువంటి సంఘటనలు వివిధ కోణాలలో విభిన్న రీతిలో ప్రస్తావించబడతాయి. వాటిని వినడంతో ఒక ఆశ్చర్యకర విశ్వాస స్థితి, ఉత్సాహం కలుగుతుంది. ఆరంభ కాలపు ఆ త్యాగధనులైన స్త్రీ అనుచరుల గురించి ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక చోట ఇట్లనిరి. క్రైస్తవ ప్రజలు మరియమ్మ మరియు ఆమె తోటి సహచర మహిళల ఈ సాహసం అనగా ఉదయం శత్రువుని కంట పడకుండా మసీహ్ సమాధి వద్దకు చేరుకున్న విషయంపై సంతోష పడుతుంటారు. కాని నేను వారికి తెలుపునదేమనగా రండి! నా ప్రియుని అభిమానులను, వినమ్రులను, త్యాగమూర్తులను చూడండి! ఎటువంటి పిరిస్థితులలో వారు సహకరించారు. ఎటువంటి పరిస్థితులలో వారు దైవ ఏకత్వ పతాకంను ఎగురవేశారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం తర్వాత మదీనాకు చేరుకున్నప్పుడు దాంబికులు, యూదులు ఆనందోత్సాహాలు జరుపుకొంటుండిరి. ముస్లింలను దూషిస్తు ఇట్లనిరి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) రాజరికంను ఆశిస్తున్నారు. (నవూజుబిల్లాహ్) వీరు చవి చూసిన నష్టాన్ని ఇంత వరకు ఏ ప్రవక్త మూటగట్టుకోలేదు. వారు స్వయంగా గాయాల పాలైనారు. వీరి అనుచరులు కూడ క్షతగాత్రులైనారు. అమరులైన మీ ప్రజలు మా వెంట ఉన్న చో ఎన్నడు మరణించేవారు కాదని అనేవారు. ఇలా మాట్లాడుతున్న దాంబికులను హత్య చేయు అనుమతి హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు కోరగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లడిగిరి. అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్య దైవం లేదు, నేను అల్లాహ్ ప్రవక్త నని వారు సాక్ష్యమివ్వడం లేదా? వీరు కలిమా చదవడం లేదా? ఎందుకు చదవరని హజ్రత్ ఉమర్ బదులిచ్చిరి. వీరు ఖడ్గ భయంతో కలిమా చదువుతున్నారు. లేనిచో వీరు దాంబికుల వలె ఎందుకు మాట్లాడుతారు. ఇప్పుడు వీరి విషయం బహిర్గతమైనది. వీరి మనసులోని మాట బయట పడినది. వీరి కుట్రలను అల్లాహ్ తఆలా బయటపెట్టెను. కావున వీరితో ప్రతీకారం తీర్చుకోవలెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదు ర్రసూలుల్లాహ్ చదివిన వ్యక్తిని హత్య చేయకూడదని నాకు ఆదేశం గలదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆయా నామమాత్రపు ఉలమాల నోరు మూయించుటకు ఈ విషయం సరిపోతుంది. అహ్మదీయులలో దాంబిక పోలికలు కూడ లేకున్నను వీరు వారిని హత్యార్హులని నిర్ణయిస్తారు. వీరిని హతమార్చడం ధర్మబద్ధం అని అంటారు. ఈ నామ మాత్రపు ఉలమాలు ఇస్లాంను అపనిందకు గురిచేశారు.

హజ్రత్ బిషర్ (రజి) తండ్రి అమరులైనారు. వారు తమ తండ్రి వద్ద రోధిస్తుండిరి. అప్పుడే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్తూ ఇట్లనిరి. ఏడ్వకు! ఊర్కో! నేను నీ తండ్రిగా ఆయిషా నీ తల్లిగా ఉండుట నీకిష్టం లేదా? బదులుగా బిషర్ (రజి) ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఇంతకు మించి నాకు సంతోషకరమైన విషయం మరేముండును. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి తలపై చెయ్యి పెట్టిరి. హజ్రత్ బిషర్ (రజి) వృద్ధులైనప్పుడు తల మొత్తం తెల్ల వెంట్రుకలయ్యెను. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర హస్తం పెట్టిన వద్ద నల్ల వెంట్రుకలుండెను. హజ్రత్ బిషర్ (రజి)కు నత్తి ఉండెను. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థనతో వారి నత్తి దూరమయ్యెను.

ఈ ప్రస్తావన ఇంకా ముమ్ముందు కొనసాగునని తెలిపిన తర్వాత హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. మధ్య తూర్పు మరియు ప్రపంచ పరిస్థితుల కొరకు కూడ దుఆలు కొనసాగించండి. పరిస్థితులు ఘోరంగా దిగజారిపోతున్నాయి. ఈరాన్ మీద కూడ దాడి జరిగే ప్రమాదమున్నది. తద్వారా యుద్ధం మరింత విస్తరించవచ్చును. అల్లాహ్ తఆలా కరుణించుగాక! యెమెన్‌లో కొందరు ఖైదీలు విడుదలైనారని నిన్ననే వార్త వచ్చినది. అధికులు విడుదలైనారు. ఇంకా మిగిలిన వారి విడుదల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అధికారుల అనుమానాలను తొలగించుగాక! ప్రత్యేకంగా ఒక మహిళ అనగా సదర్ లజ్నా ఖైదీగా ఉన్నారు. వీరు త్వరగా విడుదల కావాలని దుఆ చేయండి.

ఖుత్బా ద్వితీయ భాగంలో హుజూరె అన్వర్ ఇద్దరు మృతులు అనగా (1) గౌ।। ముస్తఫా అహ్మద్ ఖాన్ గారు. వీరు హజ్రత్ నవాబ్ ఆబ్దుల్లాహ్ ఖాన్ గారు (రజి) మరియు హజ్రత్ నవాబ్ అమ్తుల్ హఫీజ్ బేగం (రజి) గారల కుమారులు. వీరు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు అందరి కన్నా చిన్న మనువడు. (2) గౌ।। డాక్టర్ మీర్ దాఊద్ అహ్మద్ గారు ఆఫ్ అమెరికా పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించి, వారి సద్గుణాలను ప్రస్తావించిరి. అనంతరం హుజూరె అన్వర్ మృతుల క్షమాపణ, స్థాయి అంతస్థుల పెరుగుదలకు దుఆ చేశారు.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*